నవంబర్ మాసం లో ఉద్యాన పంటలలో చేయవలసిన పనులు

మామిడి: మామిడి తోటలను నీటి ఎద్దడికి గురిచేయడం వల్ల చెట్లు పూత దశకు చేరుకుంటాయి. చెట్లకు చెదలు ఉంటే వాటిని దులిపి క్లోరిపైరిఫాస్ 20 శాతం ఇ . సి. , 5. M1 ను ఒక లీటరు నీటితో కలిపి చెట్టు కాండం మొదలులో నేల బాగా తడిచేలా పోయాలి. అదే ద్రావణాన్ని కాండంపై మీటరు ఎత్తు వరకు పూతలాగ పూయాలి . పిండి పురుగుల (Mealy bug) నివారణకు 1. 5 గ్రా. ఎసిఫెట్ లేదా 2మీ.లీ. చొప్పున ప్రోఫినోఫాస్ లీటరు నీటికి కలిపి చెట్ల భాగాలను బాగా తడిచేలా పిచికారి చేయాలి. వీటి పిల్ల పురుగులు చెట్ల కాండం మీదికి పాకి పైకి పోకుండా శీతాకాలంలో చెట్టు మొదలుకు భూమి నుంచి అడుగు ఎత్తులో ఒక అడుగు నిడివి గల ప్లాస్టిక్ షీట్ పైన గ్రీజు పూయాలి.

పిండి పురుగుల

అరటి: కర్పూర చెక్కరకేళి , బొంత , పచ్చ అరటి రకాలకు మూడోదఫా ఎరువులు వేసి తేలికపాటి తడివ్వాలి. పొటాష్ ధాతులోపం వల్ల ఆకులు పండు బారటం గమనిస్తే 5 గ్రా. సల్ఫేట్ ఆఫ్ పొటాష్ లీటరు నీటికి కలిపి 7–10 రోజుల తేడాతో 2–3 సార్లు పిచికారి చేయాలి. ఆకు మచ్చ గ్రహించినట్లైతే తెగులు నివారణకు లీటరు నీటికి 3 గ్రా. మాంకోజేబ్ కలిపి పిచికారి చేయాలి.

అరటిలో పొటాష్ ధాతులోపం

జామ: జామలో పండు ఈగ ఆశించే తోటల్లో 2మీ. లీ. మలాథియాస్ + 2మీ. లీ. మిథైల్ యూజినాల్ లీటరు నీటికి కలిపిన ఎరద్రావణాన్ని ప్లాస్టిక్ పళ్లాల్లో (200 మీ. లీ.) పోసి చెట్ల కొమ్మలకు ఎకరానికి 4–5 వరకు వేలాడదీయాలి . తీవ్రత ఎక్కువగా ఉంటే 2 మీ. లీ. మలాథియాస్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి .

పండు ఈగ

చలికాలంలో కాయకోతకు 15-20 రోజుల ముందుగా నీటి తడులు నిలిపి వేయాలి. నాణ్యత గల పండ్లు వస్తాయి , మార్కెట్ ధర కూడా బాగుంటుంది.

మిథైల్ యూజినాల్ ట్రాప్

ద్రాక్ష: పూగుత్తులు పొడవుగా పెరగడానికి జిబ్బరిల్లిక్ ఆమ్లం 40 పి. పి. ఎం. రెండు పర్యాయాలు పిచికారి చేయాలి. కొమ్మలు కత్తిరించిన 35 వ రోజు క్రిసాక్సిమ్ మిథైల్ 0. 6 మీ. లీ. /లీ. 45 వ రోజు మంకోజెబ్ 2 గ్రా. /లీ. , 55వ రోజు అజాక్సిస్ట్రోబిస్ 0. 5 మీ. లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసి పక్షికన్ను తెగులు నివారించవచ్చు. తామర పురుగుల నివారణకు 0. 3 గ్రా. థయో మిథ క్సామ్ లేదా ఫిప్రోనిల్ 2 మీ. లీ. / లీటరు నీటికి కలిపి పిచికారి

జిబ్బరిల్లిక్ ఆమ్లం వేసిన _ద్రాక్ష

చేయాలి.	
కరివేపాకు: పాలిథీస్ సంచుల్లో పెంచిన కరివేపాకు మొక్కలని (3 నెలల వయస్సువి) ప్రధాన పొలంలో నాటుకోవడానికి ఈ సమయం అనుకూలమైనది .	 పాలిథీస్ సంచుల్లో కరివేపాకు
దానిమ్మ:- దానిమ్మకు సంవత్సరం పొడువున పూత పూసే గుణం ఉన్నప్పటికి , మూడు కాలాలలో జనవరి – ఫిబ్రవరి, జూస్ -జులై మరియు సెప్టెంబర్ –అక్టోబర్ నెలలో పూత ఎక్కువగా వస్తుంది. అక్టోబర్ మొదటి వారంలో వచ్చే పూతను నిలపటం మంచిది. ఈ నెలలో పిందెలు ఏర్పడుతాయి.	 దానిమ్మలో పిందె దశ

ఫ్రెంచి చిక్కుడు: ఫ్రెంచి చిక్కుడులో తుప్పు(Rust) రావడానికి అవకాశాలు మెరుగుగా ఉన్నాయి. కావున నివారణ కు లీటరు నీటికి 3 గ్రా. మాంకోజేబ్ కలిపి పిచికారి చేయాలి.	 చిక్కుడులో తుప్పు
క్యాబేజీ: ఈ మాసంలో క్యాబేజీ పంటలో క్యాబేజీ రెక్కల పురుగు(Diamond Back Moth) ఆకుల అడుగుబాగాన ఉండి ఆకులను తిని నాశనం చేస్తుంది. ఈ పురుగులు ఆశించిన ఆకులు వాడి ఎండిపోతాయి దీని నివారణకు ప్రతి 25 క్యాబేజీ వరుసలకు 2 వరుసల చొప్పున ఆవాల మొక్కలను ఎరపంటగా వేయాలి. ఈ పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే లీటరు నీటికి స్పైనోసాడ్ 0.3 మి.లీ. కలిపి 15 రోజుల వ్యవధిలో పిచ్చికారి చేయాలి.	 క్యాబేజీ రెక్కలపురుగు

ఉల్లి:- ఉల్లి యాసంగి కాలంలో ప్రధాన పంట, కావున ఈ నెల మొదటి వారం నుండి నారు పోసుకోవచ్చును. ఖరీఫ్ లో సాగు చేసిన ఉల్లికి కోతకు 15 రోజుల ముందు నీరు పెట్టడం ఆపాలి. నాటిన పిదప 10 0 నుండి 110 రోజులకు కార్బెండాజిమ్ 1 గ్రా./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకుంటే నిల్వలో గడ్డకుళ్లు చాలా వరకు తగ్గుతుంది. భూమిలో ఊరిన గడ్డలు (50 శాతం) మొక్కల మొదళ్లు నేలకు వాలిపోయినట్లు కనపడును. వానాకాలం పంట వెంటనే పీకి నీడలో ఒక వారం పాటు ఆరనిచ్చి, ఉల్లి గడ్డలను సైజుల వారీగా వేరు చేసి నిల్వచేసుకోవాలి.

ఉల్లి నారు

ఉల్లి గ్రేడింగ్

మునగ:- మునుగ విత్తి 3 నేలలైన చోట్ల ఒక్కో చెట్టుకు 100 గ్రా. యూరియా, 50 గ్రా. మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసి నీటిని ఇవ్వాలి. అంతర పంటగా అలసంద , బెండ, వంగ, ఫ్రెంచి చిక్కుడు వంటివి వేసుకోవచ్చు.	 మునుగలో అంతర పంటగా చిక్కుడు
ఆలుగడ్డ :ఆలుగడ్డ సాగు చేయుటకు యాసంగి కాలం అనుకూలం. అక్టోబరు రెండవ పక్షం నుండి నవంబరు మొదటి వారం వరకు నాటుకోవచ్చు ను. నేలను 4-5 సార్లు దున్ని, ఎకరాకు 10-12 టన్నుల పశువుల ఎరువు వేసి కలియదున్ని చదును చేయాలి. 50 సెం. మీ. ఎడంతో బోదెలు మరియు కాలువలు చేయాలి . తెగులు సోకని , ఆరోగ్యమైన దుంపలను ఎన్నిక చేసుకోవాలి. దాదాపు 30-40 గ్రా. బరువుతో 2-3 కళ్ళు ఉండి అప్పుడే మొలకెత్తడం ప్రారంబించిన వాటిని	 ఆలుగడ్డ విత్తడం

విత్తడానికి ఎంపిక చేయాలి. ఒక ఎకరాకి 6 నుండి 8 క్వింటాళ్ళు విత్తనాన్ని భూమిలో వేసుకోవాలి. విత్తనాల ద్వారా వ్యాప్తి చెందే శీలీంద్రాల నివారణకు విత్తనశుద్ధి తప్పనిసరిగా చేయాలి. లీటరు నీటికి 2 గ్రా. బావిస్టిన్ చొప్పున తయారు చేసిన ద్రావణంలో ఈ దుంపలను సుమారు 30 నిమిషములుంచి విత్తనశుద్ధి చేసుకొనాలి.	
దనియాలు : ధనియాలను విత్తిన నెల రోజులకు మొక్కల మధ్య 10 సెం. మీ. ఉండేలా ఒత్తు తీసుకోవాలి . కలుపు తీసుకొని గోర్రు , గుంటక తో అంతరకృషి చేయాలి. తేలిక పాటి తడులివ్వాలి . పై పాటుగా ఎకరాకు 12 కిలోల యూరియా , 8 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను వేయాలి.	 దనియాలు

వాము: నాటిన వాము పంటకు నీటితడిచ్చి పైపాటుగా 15 కిలోల యూరియా, 15 మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను వేయాలి . రెండోసారి కలుపు తీసి గొర్రు – గుంటకలతో అంతరకృషి చేయాలి.	 వాము పంట
మెంతి: మెంతిని విత్తిన నెలరోజులకు మొక్కల మధ్య 5–10 సెం. మీ ఉండేలా ఒత్తు తీసుకోవాలి . కలుపు తీసి గొర్రు , గుంటకలతో అంతరకృషి చేయాలి . పంటకు నీరు పెట్టి 17 కిలోల యూరియా, 14 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను పైపాటుగా వేయాలి . రబ్బరు పురుగు నివారణకు లీటరు నీటికి 2. 5 మి. లీ. క్లోరిపైరిఫాస్ మందు పిచికారి చేయాలి.	 మెంతి

గులాబీ:– గులాబీలో బూడిద తెగులు నివారణకు లీటరు నీటికి 2.ml. హెక్సాకొనజోల్ కలిపి పిచికారి చేయాలి.	 బూడిద తెగులు
బంతి: బంతిన నాటిన రైతులు బంతిలో ప్రధాన కొమ్మల చివర్లుతుంచి పైపాటుగా సిఫారసు చేసిన ఎరువులను ఒక ఎకరానికి(30kgN :30kg P :30 kgK) వేయాలి. నీరు పెట్టిన మరుసటి రోజు పూలు కోయటం వల్ల ఎక్కువ కాలం పూలు తాజాగా ఉంటాయి. ఆకుమచ్చ నివారణకు మంకోజెబ్ 2–5 గ్రా. లేదా కార్బెండాజిమ్ 1 గ్రా. / లీటరు నీటి లో కలిపి పిచికారి చేయాలి.	 బంతిలో తల తుంచడం

ఆయిల్ పామ్ :

ఈ మాసం లో కొత్తమొక్కలునాటుకోవచ్చు. ఏవయినా నల్లటి మచ్చలు , ఎండు ఆకులు ఉంటే గుర్తించి తొలగించుకొన్న తరువాత SAFF అనే మందుతో 1 గ్రామ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి లేదా భావిస్టిస్ 1.5 గ్రా/ లీ. నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

మొవ్వ కుళ్ళు తెగులు నివారించడానికి 1 గ్రా.కార్బం డాజిమ్ ను 1 లీటరు నీటిలో క లిపి, ఈ కలిపిన మిశ్రమం నుంచి 100 -250 మీ.లీ తెసుకొని క్రాస్ఇంజెక్షస్ పద్ధతి ద్వారా మొక్కలకు ఎక్కించాలి.

 మొదటి సంవత్సరం తోటలకు ఒక చెట్టుకు రోజుకు సుమారుగా 50 లీటర్ల, రెండవ సంవత్సరం తోటలకు ఒక చెట్టుకు 80-100 లీటర్ల మరియు కాపుకు వచ్చిన

మొవ్వ కుళ్ళు తెగులు

తోటలలో ఒక చెట్టుకి 170 లీటర్ల చొప్పున నీరు అందించాలి. మొదటి సంవత్సరం తోటలకు ఎకరాకు 1.67 కిలోల యూరియా, 1.0కిలోల డిఎపి మరియు 1.67 కిలోల పొటాష్, రెండవ సంవత్సరం తోటలకు ఎకరాకు 2.50 కిలోల యూరియా,1.50 కిలోల డిఎపి మరియు 2.50 కిలోల పొటాష్, మరియు మూడు సంవత్సరాలు ఆ పైబడిన తోటలకు ఎకరాకు 5 కిలోల యూరియా, 3 కిలోల డిఎపి మరియు 5 కిలోల పొటాష్ లను ఫర్టిగేషన్ పద్ధతిలో వేయాలి. 	